www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 17 ఫిబ్రవరి 2024

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి-మండపేట

విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని మండపేట, రావులపాలెం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు వై.నాగేశ్వరరావు, వి. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపి ఎస్ స్కూల్లో రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఎంపిఎస్ విద్యాసంస్థల డైరెక్టర్ వల్లూరి చిన్నారావు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

మోడీ కూటమిని గద్దె దించుదాం

- సిఐటియు, ఎఐటియుసి, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు
- జిల్లాల్లో గ్రామీణ బంద్ విజయవంతం
- పలు చోట్ల నిరసన ర్యాలీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ సర్కారును సాగనంపాలని సిఐటియు, ఎఐటియుసి, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కేంద్రంలో బిజెపి వైఖరికి నిరసనగా శుక్రవారం సిఐటియు, ఎఐటియుసి, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు తలపెట్టిన గ్రామీణ బంద్, నిరసన ప్రదర్శనలు విజయవంతమయ్యాయి..

అమలాపురం : కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగిస్తోందని, ప్రజావ్యతిరేక విధానాలను అమలుచేస్తోందని అమలాపురంలో కలశం సెంటర్ వద్ద సిఐటియు ఏఐటియుసి రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన చేశారు. ఫిబ్రవరి 16వ దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్ పారిశ్రామిక సమ్మెకు కేంద్ర కార్మిక సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు పెద్దిరెడ్డి రాము, ఏఐటియుసి జిల్లా కన్వీనర్ వానంశెట్టి సత్తి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసిన మరొక రూపంలో వాటిని అమలుపరుచుచూస్తుందన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ముందు పెట్టిందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యావసర వస్తువులపైనింటిపైన జిఎస్‌టి పేరుతో పన్నులు పెంచిందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మన రాష్ట్రానికి మరింత ద్రోహం చేసిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని రైతు, కార్మిక ప్రజా అనుకూల విధానాలకై పోరాడాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసి, రైతు వ్యవసాయ కార్మిక సంఘం, ఎపిఎస్ఆర్‌టిసి యునైటెడ్ వర్కర్స్ యూనియన్ తదితర సంఘాల నాయకులు చంద్రశేఖర్, నిమ్మకాయల శ్రీనివాస్, మోకా శ్రీనువాసరావు, సిహెచ్ చిరంజీవి, రంగ ప్రసాద్, జి.దైవకుమార్, విజయ, తాడి శ్రీరామమూర్తి, ఊటల వెంకటేష్, ఎం.నరేష్, సిహెచ్.బాజీ, ఎం.సాయి, పి.రమేష్ బాబు, బొర్రా సుబ్బారావు, మట్టపర్తి నారాయణ, కండవల్లి ఏలియా తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు ఇవి. రైతుల రుణాలు మాఫీ చేయాలి, కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం చేయాలి, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి కనీస వేతనం రూ.26 వేల అమలు చేయాలి. 5. ఉపాధిహామీకి కేంద్ర బడ్జెట్లో రూ.2లక్షల కోట్లు కేటాయించి, 200 రోజులకు పెంచాలి. వేతనం రూ.600 లు పెంచాలి. ఆహార భద్రత చట్టాన్ని పటిష్ట పరచాలని తదితర డిమాండ్లు ఉన్నాయి.

మండపేట : లక్షా 60వేల రైతుల ఆత్మహత్యలకు మోడీ విధానాలే కారణమని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి అన్నారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో గ్రామీణ బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించటంలో రైతు, కార్మిక ప్రజా అనుకూల విధానాలకై పోరాడాలని పిలుపు నిచ్చారు. అనంతరం స్థానిక కలువపువ్వు సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.రాణి, కుమారి, వజ్రం, నాగమణి, ప్రేమలత దుర్గ, దేవికి, విజయ కుమారి కోమరపునరేంద్ర కుమార్, నాగేంద్రప్రసాద్, చిన్న శంకర్, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను పోరాటంతో తిప్పి కొట్టాలని సిపిఐఎమ్ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జాతీయ కార్యదర్శి పి. టాన్యా అన్నారు. గ్రామీణ బంద్, సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో స్థానిక వంతెన నుంచి కొత్త బస్టాండ్ వరకు ఎర్ర జెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి వీకట్ల వెంకటేశ్వరరావు, ఎఐకెఎంఎస్ ఉమ్మడి జిల్లా నాయకులు వి. భీమా శంకర్, పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా నాయకులు బి. సిద్ధు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం :** డ్రైవర్లకు ఉరితాడు లాగ ఉన్న హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రామచంద్రపురంలో న్యూ కోనసీమ కార్ లారీ వర్కర్స్ యూనియన్ డ్రైవర్స్, క్లీనర్స్ ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాల డ్రైవర్లకు సమ్మె ఎందుకు చేస్తున్నామో వివరించారు. చట్టం అమలయితే ప్రమాదవశాత్తు రూ.10 లక్షల జరిమానా, పదేళ్ల జైలు శిక్ష పడుతుందని, ఇటువంటి చట్టాలు తీసుకురావడం వలన రాబోయే కాలంలో డ్రైవర్ వృత్తిలోకి ఎవరు రారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెనక్కి తీసుకో వాలని డ్రైవర్ల అందరూ డిమాండ్ చేశారు ఆదేవిధంగా డ్రైవర్ కి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. న్యూ కోనసీమ జిల్లా కార్యదర్శి శంకర్, ప్రెసిడెంట్ సతీష్, ప్రధాన కార్యదర్శి అయినవిల్లి నాగరాజు, ట్రెజరర్ ఫారూక్, యూనియన్ నాయకులు దొరబాబు, శ్రీను, అజయ్ తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** గ్రామీణ భారత్ బంద్ పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో కాట్రేనికోన మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం కాట్రేనికోన గేటు సెంటర్ వరకు నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ యూస్కి వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఖండిస్తున్నామని అన్నారు. ఢిల్లీలో రైతుల పోరాటానికి మద్దతు తెలియజేశామన్నారు. కార్యక్రమంలో విప్పర్తి మోహన్ రావు, బొంతు పార్వతి, ఎస్.దుర్గామహేశ్వరి, శ్రీదేవి, వీరమ్మ, జగదం చినబాబు, వజ్రపు రమేష్, సత్యవతి, వెంకటలక్ష్మి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** దేశవ్యాప్త గ్రామీణ బందులో భాగంగా సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాలు, ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు, వ్యవసాయకార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన, ధర్నా చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక, ప్రజా వ్యతిరేక విధా నాలపై పోరాడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాములపల్లియ్య, దంగేటి వీరరాఘవులు, తాడి శ్రీ రామమూర్తి నిమ్మకాయల వెంకటేశ్వర్లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



అమలాపురంలో ధర్నా చేస్తున్న సిఐటియు, ఎఐటియుసి, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు



ముమ్మిడివరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



మండపేట బంద్ లో పాల్గొన్న సిఐటియు నాయకులు



రామచంద్రపురం పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులు



కాట్రేనికోన తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



మండపేటలో ప్రదర్శనలో పాల్గొన్న కార్మిక నాయకులు



పరిచయవేదికలో పాల్గొన్న విత్తనాల శేఖర్

విప్పర్తి విజయానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - అంబాజీపేట


ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేసి వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు విజయానికి కృషి చేయాలని ఆపార్టీ మండల శాఖ అధ్యక్షులు విత్తనాల చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కముజువారి లంక చిరుతపూడి గ్రామ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన వైసిపి మండల శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆయా గ్రామాలలో కార్యకర్తలతో పరిచయ వేదిక ఏర్పాటుచేశారు.కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూ డిద వరలక్ష్మి, కముజువారి లంక, చిరతపూడి సర్పంచులు సరస్వతుల సుబ్రహ్మణ్య శాస్త్రి, కోట బేబీరాణి, ఎపి సచివాలయ ఉపాధ్యక్షులు విప్పర్తి నిఖిల్ కృష్ణ, ఎంపిటిసి సమైఖ్య ఎమ్. ప్రశాంత్, మార్కెట్ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

శివల విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతుల నిమిత్తం సబ్ స్టేషన్ పరిధి లో గల గ్రామాలకు శనివారం మధ్యాహ్నం నుంచి సరఫరాకు అంతరాయం కలుగుతుంద రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.విజయానంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కార్టూ'నిజం'



సంక్షేమ పథకాలపై కలెక్టర్లతో సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి 26 జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మూడో దశ రీసెర్వే, అసైన్ భూములపై హక్కులు కల్పన గ్రామీణ ఉపాధి చట్టం ద్వారా సరాసరి వేతనాలు సరాసరి పని దినాలు కల్పన, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ తదితర అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి సమస్య లు ఉత్పన్నం కాకుండా సమగ్ర వేసవి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రీ సర్వే మూడో దశను వేగవంతం చేసి నిర్దేశిత గడువు నాటికి ప్రక్రియ పూర్తి చేసి హక్కుపత్రాలు పంపిణీకై చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవ సాయ రంగ అభివద్ధిని కాంక్షించి ఆ రంగానికి ఊతమిచ్చే దిశగా పూడికతీత పనులు చేపట్టాలన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ రెఫరల్ కేసులను ఫాలోఅప్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్, సిపిఒ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ పంచాయతీ రాజ్ ఎస్ఇలు సిహెచ్ ఎన్‌వి.కష్ణారెడ్డి, కె.చంటిబాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి తదితరులు

రబీలో సాగినీటి ఎద్దడి లేకుండా చర్యలు

ప్రజాశక్తి -అమలాపురం

జిల్లాలో పంట కాలువలలో పూడికతీతలను ప్రాధాన్యత చేపట్టడంతో పాటు వారాబందీ విధానంలో రబీ సీజన్లో సాగినీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కాకుండా జలవనరులు శాఖ ఇంజినీర్లు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావే శపు హాలు నందు జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు డెల్టా రైతులు పంట కాలువలు డ్రెయినేజీల్లో పూడికతీతలు తీయించాలని కోరారు. ఖరీఫ్ సీజన్లో ముంపుమూలంగా ఖరీఫ్ పంటను పూర్తిగా నష్టపోవాల్సి వస్తోందని, ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు పూడికతీత పనులు చేపట్టాలని రైతాంగం కమిటీ కి సూచించింది .ముందుగా గత నెలలో నిర్వహించిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మినిట్స్ పై తీసుకున్న చర్యలను జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసు బాబు సభ్యులకు వివరించారు. అదేవిధంగా ప్రస్తుత రబీ సీజన్లో సాగు విస్తీర్ణం 1,68,925 ఎకరాలలో ఉందని ఇప్పటివరకు ఈ క్రాప్ బుకింగ్ 97శాతం పూర్తయిందన్నారు. రైతుల ఇకెవైసి ప్రక్రియ 65 శాతం పూర్త యిందని ఆయన కమిటీ సభ్యు లకు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్లో ఎరువులు సరఫరా ప్రక్రియ సవ్యంగా సాగుతోందన్నా రు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భట్నవిల్లి గ్రామంలో పూరుకుపోయిన పంట కాలువను సర్వేయర్ ద్వారా కొలతలు వేయించి భూ రికార్డులలో ఉన్న విస్తీర్ణానికి అనుగుణంగా పూడిక తీయించాలని జలవనుల శాఖ డిఇ శ్రీనివాసరావును ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు మిచౌంగ్ తుపాను మూలంగా దెబ్బతిన్న పంటలకు ఇన్పుట్ సబ్సిడీ ఇప్పించడంతో పాటుగా ఇన్సూరెన్స్ కూడా రైతుల కు ఇప్పించాలన్నారు. ఎపి ట్రాన్స్‌కో అధికా రులు రైతులకు నిరంతరాయంగా తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరాను కల్పించాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు రమేష్ జె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బాధితుని కుటుంబసభ్యులకు చెక్కు అందజేస్తున్న మలికిపురం జెడ్‌పిటిసి సభ్యురాలు ప్రసన్నకుమారి

పేదలకు ఆసరాగా సిఎం సహాయ నిధి

ప్రజాశక్తి-రాజోలు

సిఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని మలికిపురం జెడ్‌పిటిసి సభ్యురాలు బళ్ళ ప్రసన్నకుమారి అన్నారు. మలికి పురం మండలం చింతలమోరి గ్రామానికి చెందిన కొల్లు వెంకట నాగేంద్ర క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ విజయవాడ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటు న్నాడు. వైద్య ఖర్చులు కోసం జెడ్‌పిటిసి సభ్యురాలు ప్రసన్న కుమారి, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, ఎంపీ మిధున్ రెడ్డి ద్వారా సిఎంను ఆశ్రయించగా రూ.2.40 లక్షలు విడుదల చేశారు. తాడేపల్లి లోని మిధున్ రెడ్డి సమక్షంలో వెంకటనాగేంద్రకు చెక్కును ప్రసన్నకుమారి అందజేశారు.

క్రీడా ప్రాంగణ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-అయినవిల్లి

సిరిపల్లి లో జయంతి రామయ్య జెడ్‌పి ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ అథారిటీ డిపార్ట్మెంట్ శాఖ ద్వారా రూ5 లక్షల నిధుల వ్యయంతో పాఠశాల ఆవరణంలో క్రీడా సముదాయముల నిర్మాణానికి శుక్రవారం జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షు లు కుడుపూడి విద్యాసాగర్, ఎంపిటిసి యాడ్ల కిరణబాబు, హెచ్ఎం ఎన్.గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హిమోగ్లోబిన్ పరీక్షల పై అవగాహన

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు ఎంఆర్‌సి కార్యాలయం లో శుక్రవారం నగరం, లూటుకుర్రు, నాగుల్లంక, కేశనపల్లి, రాజోలు అర్బన్ పి హెచ్‌సిల పరిధిలోని ఎఎన్ఎంలకు హిమోగ్లోబిన్ పరీక్షలపై అవగామన కల్పించారు హిమ గ్లోబిన్ పరీక్షల నిర్వహణ ద్వారా శరీరం లో రక్తశాతం వివరాలు తెలుసుకోవడం సులభ తరమవుతుందని మాస్టర్ ట్రైనీలు వివరించారు.

ఆక్వా ఫ్యాక్టరీ నిర్మాణం నిలిపివేయాలని వినతి

ప్రజాశక్తి-కాట్రేనికోన

నివాస ప్రాంతాలకు దగ్గర్లో చేపడుతున్న ఆక్వా ఫ్యాక్టరీ నిర్మాణ పనులను వెంటనే ఆపాలని సిపిఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు తహశీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. దొంతుకూరు గ్రామపంచాయతీ పరిధిలో వీరభద్ర ఆక్వా ఎక్స్పోర్ట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆక్వా ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఆక్వా ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే దాని నుంచి వచ్చిన వ్యర్థాల వల్ల చుట్టుపక్క గ్రామాలలో పొల్యూషన్ పెరిగి అనారోగ్యాలకు గురవుతారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినప్పటికీ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ఆగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు ఈ విషయాన్ని సిపిఎం దృష్టికి తీసుకువెళ్లగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గుదే దుర్గా ప్రసాద్ గ్రామ ప్రజలతో ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి పనులు పరిశీలించి అక్కడ పనిచేస్తున్న కొంతమందితో మాట్లాడి వివరాలు సేకరించారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ఆపాలని గ్రామస్తులతో కలిసి తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వినత పత్రం సమర్పించారు. ఫ్యాక్టరీ ఆపకపోతే గ్రామ ప్రజలను ఐక్యం చేసి ఉద్యమం చేపడుతామని హెచ్చరిక చేసారు.కార్యక్రమంలో గుదే వెంకటేశ్వర్లు, కె.శివ కుమార్, వి మోహన్ రావు, శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు, సిపిఎం నేతలు

గంటి హరీష్‌కు సత్కారం

ప్రజాశక్తి - అంబాజీపేట

అమలాపురం పార్ల మెంటరీ టిడిపి ఇన్చార్జ్, పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంటి హరీష్ మాథూర్‌ను శుక్రవారం అంబాజీపేట టిడిపి శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య, పి. గన్నవరం నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు గంగుమళ్ళ వీరభద్రరావు, ఎంబిసి రాష్ట్ర సభ్యులు యడ్లపల్లి తుక్కియ్యలు హరీష్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో పట్టా కృష్ణ, మోకా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



హరీష్‌ను సత్కరిస్తున్న టిడిపి శ్రేణులు

20 నుంచి భీమేశ్వరస్వామి కళ్యాణోత్సవాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ భీమేశ్వరస్వామి కళ్యాణోత్సవాలు ఈనెల 20వ తేదీ నుంచి ఘనంగ నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ పి.తారకేశ్వరరావు తెలిపారు. ఆయన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వామివారి కళ్యాణోత్సవాలు వారం రోజులపాటు నిర్వహించేందుకు వేద పండితులు నిర్ణయించారన్నారు. 20వ తేదీ రాత్రి 10:25 గంటలకు స్వామివారి కల్యాణం, 22 రాత్రి సదస్యం, 23న స్వామి వారి రథోత్సవం, 24న వసంతోత్సవం, 25న తెప్పోత్సవం, 26 రాత్రి స్వామి వారి శ్రీ పుష్ప ఉత్సవం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. దేవస్థాన బ్రహ్మ దేవులపల్లి పని రామకష్ణ దేవస్థానం వైదిక బందం చే కల్యాణోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారని అన్నారు భక్తులంతా స్వామివారి కల్యాణోత్సవాల్లో పాల్గొనాలని ఇఒ విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న ఇఒ తారకేశ్వరరావు

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-కొత్తపేట

ఓటు హక్కు నమోదు వినియోగం పై అవగాహన కార్యక్రమం స్థానిక శతాబ్ది డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కట్టా నాగమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొత్తపేట ఆర్‌డిఒ జివివి.సత్యనారాయణ, తహశీల్దార్ జిఎలీషా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆర్‌డిఒ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు అలాగే ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును సరైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకోవడం ద్వారా సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు ఈ సందర్భంగా ఇవిఎంల ద్వారా ఓటు ఎలా వినియోగించుకోవాలో ప్రాక్టికల్ గా చూపించారు కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎం.శ్రీనివాస్, ఆర్ఐ కె.ఏడుకొండలు, విఆర్ఒ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ..

మండపేట స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో ఇవిఎం ఓటింగ్ విధానంపై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగా హనా సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సురేష్ బాబు, ఎన్నికల డిటి మెహర్ బాబా ఇవిఎంలో ఏ విధంగా ఓటు వేయాలి, అది పనిచేయు విధానం తదితర ప్రక్రియను అధికారులు ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాప కులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తహశృల్దార్ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలతో జెఎసి నాయకుల నిరసన

డిమాండ్లు నెరవేర్చాలని జెఎసి నిరసన

ప్రజాశక్తి-కొత్తపేట

ఉద్యోగ, పెన్షనర్స్ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని శుక్రవారం ఎపిజెఎసి పిలుపుమేర జెఎసి కొత్తపేట తాలూకా యూనిట్ చైర్మన్ మోటూరి రామారావు ఆధ్వర్యంలో కొత్తపేట తహశీల్దార్ ఆఫీస్ ప్రాంగణములో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన ప్రదర్శన చేశారు. ఈ నిరసన ప్రదర్శన లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వై.మురళి, కొత్తపేట తాలూకా యూనిట్ జెఎసి కో చైర్మన్ వై. సత్తిరాజు, కన్వీనర్ నల్లా వెంకటరామారావు, వైస్ చైర్మన్లు కెపిసిఎచ్.సూర్యారావు తదితరులు మరియు వివిధ సంఘాల కార్యవర్గ సభ్యులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ పాల్గొన్నారు.

నిధుల విడుదలతో రైల్వే పనులు వేగవంతం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయింపుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో రైల్వే పనులు వేగంగా పూర్తి అవుతాయని అమలాపురం ఎంపీ చింతా అనురాధ తెలిపారు. ఆమె శుక్రవారం కె.గంగవరం మండలంలో ఏర్పాటు చేసిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, నియోజకవర్గ వైసిపి ఇంఛార్జి పిల్లి సూర్యప్రకాష్, ఎంపిపి పంపన నాగమణి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కొబ్బరి పీచు బొమ్మల పరిశీలన

ప్రజాశక్తి -మామిడికుదురు

పాశర్లపూడి లో కొబ్బరి పీచు తో వివిధ రకాల బొమ్మలను తయారీ సంస్థ ఆక్సిజన్ అసోసియేసన్ సభ్యులను శుక్రవారం లేపాక్షి బందం కలుసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్(లేపాక్షి) చైర్ పర్సన్ బడిగించల విజయలక్ష్మి కొబ్బరి పీచు బొమ్మలను పరిశీలించారు. ఈకార్యక్రమం లో మొల్లేటి తలుపుల రాజా, రాజమండ్రి లేపాక్షి సిబ్బంది ప్రసాద్, రథ సారధి ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బాలికను వేధించిన వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

ఒక బాలికను వేధిస్తున్న కేసులో కపిలేశ్వరపురం మండలం టేకి గ్రామానికి చెందిన చొప్పల రవికుమార్ (నాని)ని శుక్రవారం అరెస్టు చేసి ఆలమూరు కోర్టుకు తరలించినట్లు అంగర ఎస్ఐ అందే పరదేశి తెలిపారు. ఈ నెల 13న బస్సులో ప్రయాణిస్తున్న బాలికను ప్రేమించడం లేదని కోపంతో కొట్టి అవమానపరిచినట్లు బాలిక తన ఫిర్యాదులో పేర్కొంది. నిందితునికి ఆలమూరు కోర్టు జడ్జి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-కాట్రేనికోన

యానాం మద్యం ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పల్లంకూరు శివారు ముల్లేటి మొగ్గ గ్రామంలో ఓలేటి వీరబాబు 672 మద్యం బాటిల్స్ రవాణా చేసి అమ్మేందుకు సిద్ధపడ్డాడు పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్సై నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఎఎస్ఐ విసత్యనారాయణ మరియు సిబ్బందితో ఆకస్మికంగా దాడులు చేశారు. వీరబాబుతో అరెస్ట్ చేసి బ్యాటిల్స్ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యం విలువ రూ.66 వేలగా నిర్ధారించారు. వీరబాబును అరెస్టు చేసి అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఫోటో ఉంది వాడగలరు.

పేకాడుతున్న ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామ శివారు పేకాడుతున్న ఐదుగురిని అరెస్తు చేశామని, వారి నుంఇచ రూ.25వేల నగదు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా, మద్యం, ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా, బెల్ట్ షాపులు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భవన కార్మికునికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న ఇంటి పైన పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికుడు చేదులూరి నాగు ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతనిని తోటి కార్మికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - కిర్లంపూడి

భార్య మందలించడంతో భర్త అదృశ్యమైన సంఘటనపై పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని వీరవరానికి చెందిన బీడీల రమణను భార్య పసుపులమ్మ మద్యం తాగి వస్తున్నాడని మందలించడంతో రాత్రి ఒంటిగంట సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తిరిగి రాకపోవడంతో పసుపులమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



జమ్మల మెరక కాలువ శుభ్రంచేస్తున్న కౌలు రైతులు

రైతుల శ్రమదానంతో పూడిక తొలగింపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పంట కాలువ లో సాగు నీటి లభ్యత తగ్గుతుండడంతో కౌలు రైతులు శ్రమదానం చేసి పంట కాలువలు బాగు చేసుకుంటున్నారు. వేసవిలో పంట కాలువలు బాగు చేయకపోవడంతో తొలకరిలోనూ, దాళ్వాలోను రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు. రోజురోజుకు ముదురుతున్న ఎండలతో సాగునీరు పంట కాలువలకు అంతంత మాత్రమే అందుతోంది. దీంతో కౌలురైతులు శ్రమదానం చేసి పంట కాలువలోని చెత్తాచెదారం తొలగించుకుంటున్నారు. కె.గంగవరం మండలంలోని శివల నుంచి గుడిగళ్ల వరకు గల జమ్మల మెరక కాలువకు సాగునీరు అంతంత మాత్రమే రావడంతో కౌలు రైతులంతా సుమారు 50 మంది రెండు కిలోమీటర్ల పొడవు ఉండే ఈ కాలువలో నాచు చెత్త, గడ్డి మొక్కలు తొలగించారు. దీనివల్ల సాగునీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగి కాలువలో వచ్చే నీరు సక్రమంగా పంట పొలాలకు అందుతుందని రైతులు భావిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు కాలువలో నీటి సాంద్రత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని వేసవిని దృష్టిలో ఉంచుకుని సాగునీరు పూర్తిగా అందించాలని. దీని ద్వారా దాళ్వా పంట గట్టెక్కుతుందని కౌలు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు కాలువలపై పర్యవేక్షణ పెంచి శివారు భూములకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని రైతన్నలు కోరుతున్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

బాల్య వివాహాలు నిర్మూలన చట్టం, బాల బాలికల హక్కులు, చట్టాలపై శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. సిడిపిఒ ఎం.పూర్ణిమ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు మాట్లాడారు. బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని, రూ.లక్ష జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష ఉంటుందని చెప్పారు. జిఒ ఎంఎస్ నంబర్ 31 ప్రకారం మండల స్థాయి, గ్రామ స్థాయిల్లో బాల్య వివాహ నిర్మూలనా అధికారులను నియమించినట్టు తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే వారికి తెలియ జేయాలని, లేదా 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల బాలికలు వివిధ రకాల ఆరోగ్య, శారీరక, మానసిక ఇబ్బందులకు గురవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ఎపిఎం సిహెచ్.జగదీశ్వరి పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు

మంత్రి పినిపే విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్


రాష్ట్ర ప్రభుత్వం పలు విప్లవాత్మకమైన సంస్కరణలను విద్యారంగంలో ప్రవేశపెట్టి విద్యార్థుల భవిష్యత్తుకు పెద్దపీట వేస్తోందనిరాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలో మంత్రి విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర తో కలిసి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుతగా నల్ల వంతెన పాలగుమ్మి మీదుగా ముక్కామల వరకు ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన నిధులైన రూ.4.3 కోట్లు, అదేవిధంగా ఎంపీ లాడ్స్ నిధులైన మరో రూ.30 లక్షలతో నిర్మించిన బిటి రోడ్డును వారు ప్రారంభించారు. అనంతరం నడిపూడి కుమ్మరి కాలువ వద్ద ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన నిధులైన రూ.1.45కోట్లతో నిర్మించిన హై లెవెల్ వంతెనలు ప్రారంభించారు. అనంతరం పాలగుమ్మి ఫుట్పాత్ బ్రిడ్జి నుండి కంభంపాడు వరకు ఎస్‌డిఎంఎఫ్ నిధులైన రూ.2.40లక్షలతో నిర్మించనున్న బిటి రోడ్డుకు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందుపల్లి నుండి పేరూరు వరకు ఎస్‌డిఎంఎఫ్ నిధులైన రూ.1.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమిపూజ నిర్వహించారు. అనంతరం బండారులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శ్రీనివాస బాలమిత్ర సంఘం వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ పాఠశాలల దశ దిశ మార్చి ముఖ్యమంత్రి కార్పొరేట్ దీటుగా విద్యా వసతులను సమకూర్చడంతో పాటు బైజూస్ కంటెంట్ ట్యాబులు, ఇంగ్లిష్ మీడియం విద్యను, సిబిఎస్‌సి విద్యను అభ్యసించేలా అవకాశాలు మెరుగుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, కార్యదర్శి రామకష్ణ, పంచాయతీరాజ్ డిఇ రాజ్ కుమార్, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రాంగోపాల్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

తీర గ్రామాలపై ప్రత్యేక దృష్టి

ఉప్పలగుప్తం తీర గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆ గ్రామాల అభివృద్ధికి కషి చేస్తున్నట్టు మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు.ఉప్పలగుప్తం నుంచి తీర గ్రామమైన ఎన్.కొత్తపల్లి వరకు ఉన్న ప్రధాన పిఆర్ రహదారి పూర్తి అధ్వానంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యంలో ఆ రహదారి అభివద్ధికి ఎస్ డి ఎం ఎఫ్ నిధులు రూ.3.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం మంత్రి విశ్వరూప్ ఎన్.కొత్తపల్లిలో శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ లు కుంచే చిట్టి కుమారి, యర్రంశెట్టి రామచంద్రరావు, జెడ్పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, తదితరులు పాల్గొన్నారు.



మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, ఎంపీ తదితరులు



చెక్కులు పంపిణి చేస్తున్న ఇంచార్జి విప్పర్తి వేణుగోపాలరావు

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి -మామిడికుదురు.

మహిళలు ఆర్థిక అభివృద్దే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని పి.గన్నవరం నియోజకవర్గం వైసిపి ఇంచార్జి విప్పర్తి వేణుగోపాల్ అన్నారు. పాశర్లపూడి లో శుక్రవారం మండలమహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సర్పెంచ్ కొనుకు ప్రేమజ్యోతి అధ్యక్షతన శుక్రవారం ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విప్పర్తి వేణుగోపాల్ విచ్చేశారు. ఈ సందర్భంగా 887డ్వాక్రా సంఘలకు రూ.723కోట్ల29లక్షల612 చెక్కులు పంపిణిచేశారు. కార్యక్రమం లో ఎంపిపి కుసుమ వనజకుమారి శ్రీధర్, బిదొడ్డవరం సర్పెంచ్ చెల్లుబోయిన రామ శివ సుబ్రహ్మణ్యం, ఆదుర్రు సర్పెంచ్ శ్రీనివాస్, జక్కంపూడి తాతాజీ, తోరం భాస్కర్రావు, కటకం సెట్టి ఆదిత్య, యువివి.సత్యనారాయణ, సూరిసెట్టి బాబీ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రావులపాలెం

అమలాపురం సాధికాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కరాటే పోటీలలో రావులపాలెం సెయింట్ పాట్రిక్స్ అకడెమి విద్యార్థులు ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించినట్లు మాస్టర్ టి అబ్బులు శుక్రవారం తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను సెయింట్ పాట్రిక్స్ స్కూల్ స్పోర్ట్స్ సెక్రెటరీ బ్రదర్ ఫెలిక్స్ కుమార్, తదితరులు సన్మానించారు

పారిశుధ్య పర్యావరణ పథకంలో నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-మండపేట

జాతీయ యాంత్రిక పారిశుధ్య పర్యావరణ పథకంలో పారిశుధ్య కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ డ్రైవర్లు, హెల్పర్లు నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.రాము అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కార్మికుల నమోదు కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల జీవన భద్రత, మెరుగైన ఉపాధి కల్పన, సామాజిక న్యాయం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యాంత్రిక పారిశుధ్య పర్యావరణ వ్యవస్థ పథకంలో సఫాయి కార్మికులంతా నమోదు చేసుకోవాలన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్యం, మెరుగైన జీవనోపాధికి రుణాలు, పిల్లలకు స్కాలర్షిప్లు అందుతాయి అన్నారు.



మున్సిపల్ కార్యాలయంలో నమోదు కౌంటర్

డిఆర్ఒ, ఎఒల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-అమలాపురం

బదిలీపై వెళ్లిన డిఆర్ఓ సత్తిబాబు, ఎఒ కాశీ విశ్వేశ్వర రావులు సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. బదిలీపై వెళ్లిన డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు ఎఒ కాశీ విశ్వేశ్వర రావులకు వీడ్కోలు సభ స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు నిర్వహించారు సన్మాన గ్రహీత మరియు బదిలీపై బాపట్ల వెళ్లిన డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు మాట్లాడుతూ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలనే సంకల్పంతో పనిచేశానన్నారు.. మరో సన్మాన గ్రహీత బదిలీపై ఏలూరు వెళ్లిన ఎఒ కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ కలెక్టర్ మార్గదర్శకత్వంలో ప్రతి విషయం లో సానుకూలంగా స్పందించి పరి పాలనలో కీలకంగా వ్యవహరించానని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ ఎంవెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, జిల్లా నీటి యజమాన్య సంస్థ పీడీ ఎస్.మధుసూదన్, జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, డీబీ లోక్, జంగా బాబురావు, జెడ్‌పిటిసి సభ్యులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



బదిలీ అయిన డిఆర్ఒ సత్తిబాబు, ఎఒ కాశీ విశ్వేశ్వరరావులను సన్మానిస్తున్న కలెక్టర్ శుక్లా

'ఐ హేట్ లవ్' చిత్రాన్ని ఆదరించాలి

ప్రజాశక్తి-మండపేట

కోనసీమ అందాలతో ఈ ప్రాంత వాసులు తెరకెక్కించిన ప్రేమ దృశ్య కావ్యం ఐ హేట్ లవ్ సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డాక్టర్ చల్లా రవికుమార్, సినిమా అసిస్టెంట్ డైరెక్టర్ గండి ఆనంద్ అన్నారు. శుక్రవారం స్థానిక కృష్ణ థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అమెరికా వైద్యులు డాక్టర్ రవిబాల సినిమా డైరెక్టర్ వెంకటేష్ ఇష్టానికి అనుగుణంగా సినిమా తీసేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు పిట్టలదొరఫేం శేఖర్, సుంకర లక్ష్మి, నల్లమామిడి మీరా సాహెబ్ జివి.సత్యనారాయణ, చంద్ర నాగమణికంఠ సాహితీ సాంస్కృతిక మిత్రులు పాల్గొన్నారు.



థియేటర్ వద్ద సినీ బృందంతో రవికుమార్

చోడవరంలో బిఎస్‌పి ఆధ్వర్యంలో చైతన్య సభ

ప్రజాశక్తి -రామచంద్రపురం

నియోజకవర్గం లోని చోడవరం గ్రామంలో శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చైతన్య సభ నిర్వహించారు. సభకఉ ఎంఎల్ఎ అభ్యర్థి మాత సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు చోడవరం గ్రామస్తులు తమ సొంత ఖర్చులు పెట్టుకుని వేదిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎస్‌పి అమలాపురం పార్లమెంటు అభ్యర్థి యాళ్ల దొరబాబు, నియోజకవర్గ కన్వీనర్లు బత్తుల చినబాబు, కొల్లపు కామేశ్వరరావు నియోజకవర్గ అధ్యక్షులు పీతల రాజేష్, అంబేద్కర్ కోనసీమ జిల్లా బహుజన లాయర్ అసోసియేషన్ ఫారం కన్వీనర్ కొండేపూడి భరత్ కుమార్, జిల్లా కన్వీనర్ స్టూడెంట్ జెఎసి అధ్యక్షుడు ప్రత్తిపాటి బుల్లి రాజు, రామచంద్రపురం పట్టణ అధ్యక్షులు షేక్ అలీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు యువ శాస్త్రవేత్తలుగా రాణించాలి

ప్రజాశక్తి-అమలాపురం

విద్యార్థులు ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని అందిపుచ్చుకుని, సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణల ద్వారా విద్యార్థులు యువ శాస్త్రవేత్తలుగా రాణించాలని డిఇఒ ఎం.కమల కుమారి తెలిపా రు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడు తూ ఈ నెల 14న స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల నందు ఇన్స్పైర్ మనాక్ 11వ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు మరియు ప్రాజెక్టు పోటీలు-2024 నిర్వహించారన్నారు ఈ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఇన్స్పైర్ మనాక్ విద్యా, వైజానిక ప్రదర్శనకు కోనసీమ జిల్లా నుంచి ఏడు ప్రాజెక్టులు ఎంపికైనట్లు ఆమె వెల్లడించారు. జిల్లా సైన్స్ అధికారి జివిఎస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు శాస్త్ర విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యా యులు పి ఈ.టి లు విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల త్యాగాలకు వాస్తవ రూపం 'రాజధాని ఫైల్స్'

ప్రజాశకి -మండపేట

ముప్పై వేల మంది రైతుల త్యాగాలకు వాస్తవరూపంగా రాజధాని ఫైల్స్ సినిమా నిలిచిందని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం కోసం, ప్రజల కోసం తీసిన సినిమాను ఒక ముఖ్యమంత్రి అడ్డుకోవడం దారుణం అన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ ని నిలబెట్టిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, జొన్నపల్లి సూర్యారావు, తదితర్లు పాల్గొన్నారు

కోర్టు అనుమతి ఇవ్వడం మంచి పరిణామం

మామిడికుదురు రాజధాని ఫైల్స్ సినిమా విషయంలో ప్రభుత్వ కుట్రలు కోర్టు తీర్పుతో బద్ధలయ్యాయని జెడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజధాని విషయంలో జగన్ చేసిన విష ప్రచారం అమరావతి విధ్వంసంపై, ఒక పాలకుడి కుట్రలో ప్రజా రాజధాని ఎలా విధ్వంసం అయ్యిందో రాజధాని ఫైల్స్‌లో చూపించారన్నారు సినిమా ప్రదర్శనకు కోర్టు అనుమతి ఇచ్చిందని ఇది మంచి పరిణామం అని అన్నారు.

అర్హతే ప్రామాణికంగా అందరికీ ఇళ్లు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

అర్హతే ప్రామాణికంగా అందరికీ ఇళ్లు ఇస్తున్న ఏకైక సిఎం జగన్ అని ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు. స్థానిక అంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు శుక్రవారం నగర పంచాయతీ చైర్మన్ కమిడీ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎంఎల్ఎ సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు సభ్యుడు కుడిపూడి శివ శంకర రావు, తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-అమలాపురం (అల్లవరం)

అల్లవరం మండలం కోదూరుపాడులో మండల టిడిపి అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు సర్పంచ్ నడింపల్లి సుబ్రహ్మణ్యం రాజు అధ్యక్షతన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ ఎన్నికల శంఖారావం యాత్రను శుక్రవారం నిర్వహించారు. రామారావు పేట, కలగటివారిపాలెం, పాటివారిపాలెం ప్రాంతాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు అమలాపురం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

రిలయన్స్ స్కాలర్‌షిప్‌నకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగరలో సిద్ధార్థ జూనియర్ కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరంలో బైపిసి చదివిన జిల్లెల్లపేటకు చెందిన విద్యార్థిని కాసుల మేరీరత్నం రిలయన్స్ ఫౌండేషన్ అండర్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైంది. ఉన్నత చదువులకు ఆర్థికసాయంగా విద్యార్థిని మేరీరత్నానికి రిలయన్స్ ఫౌండేషన్ నుంచి రూ.2 లక్షల రూపాయిలు అందనున్నాయి. స్కాలర్‌షిప్పునకు ఎంపికైనట్టు విద్యార్థిని మేరీరత్నానికి రిలయన్స్ సంస్థ నుంచి ఉత్తర్వు అందింది. మేరీరత్నంను కళాశాల డైరెక్టర్ తదితరులు అభినందించారు

స్కీం వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలని వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

సిఐటియు పిలుపు మేరకు మండలంలోని స్కీం వర్కర్ల సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్లను పరిష్కరించాలని తహశీల్దార్ కె.గోపాలకష్ణకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ ప్రెసిడెంట్ యు.సుశీల మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లకు నెలకు 26,000 జీతం ఇవ్వాలని తదితర డిమాండ్లను నెరవర్చాలన్నాఉ. కార్యక్రమంలో జి.ధనలక్ష్మి, మేరీ ఫ్లోరెన్స్, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతి అందజేస్తున్న స్కీం వర్కర్లు

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేసులో 'వంటెద్దు బాబి'

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేసులో అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు పి గన్నవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వంటెద్దు బాబి ఉన్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముమ్మిడివరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి రేసులో ఉన్నట్లు, ఈ మేరకు పార్టీ ఎలక్షన్ కమిటీకి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని విజయవాడ ఎన్నికల కమిటీకి దరఖాస్తు సమర్పించానన్నారు.

జగన్‌ను గద్దె దింపేందుకు దళితులు ఏకమవ్వాలి

ప్రజాశక్తి-కాట్రేనికోన

రాబోయే ఎన్నికల్లో దళితులంతా ఏకమై సిఎం జగన్‌ను గద్దె దింపాలని టిడిపి పార్లమెంటరీ ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి- జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. టిడిపి జనసేన పార్టీ ఎస్‌సి సెల్ మండల సమావేశం ఎస్‌సి సెల్ అధ్యక్షుడు జొన్నాడ రాజారావు అధ్యక్షతన శుక్రవారం కాట్రేనికోనలో నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిలుగా హరీష్ మాధుర్ తో పాటు దాట్ల సుబ్బరాజు, పితాని బాలకృష్ణలు హాజరయ్యారు. కార్యక్రమంలో చెల్లి వివేక నంద, సర్పంచ్ చెల్లి సురేష్, నడింపల్లి సుబ్బరాజు, నాగిడి నాగేశ్వరరావు, మోకా ఆనంద్ సాగర్, పద్మ్వ,ఇసుక పట్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 27/2021

Between:
చోడే ప్రసాద్ *...Petitioner/ Debtor*
AND
ఆచంట శేషగిరిరావు & 16 అదర్స్ *...Respondents/ Creditors*

To:
సాధనాల శ్రీను, S/o. వెంకట సుబ్బారావు, వయస్సు 47, వ్యాపారం, పాత శివాలయం రోడ్డు, వెంకటేశ్వరస్వామి గుడి వీధి, రావులపాలెం గ్రామం మరియు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఎ.పి., *-3వ రెస్పాండెంట్*

పై నెంబర్ కేసులో 3వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపుతున్నా తీసుకొనక బుద్ధిపూర్వకంగా కోర్టు ప్రొసీడింగ్స్ తెలిసికూడా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **దివి. 15-03-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా హాజరై పై కేసులో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ తెలియజేసుకోవలెను. ఆరోజున మీరు కోర్టుకి హాజరు కాని పక్షంలో పై కేసులో మీకు వ్యతిరేకంగా తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చల్లా సతీష్, న్యాయవాది
రామచంద్రపురం ఆలమూరు
15-02-2024 సెల్: 9030314955

పురపాలక సంఘ కార్యాలయము, మండపేట

ఆర్.ఓ.సి. నెం. 02/2023-A1 ది.16-02-2024

బహిరంగ వేలం నోటీసు

మండపేట పురపాలక సంఘమునకు చెందిన మున్సిపల్ మార్కెట్ల నందు రోడ్డు మార్జిన్‌లలో ఆశీలు వసూలు, మేకల కబేళ వద్ద ఫీజులు వసూలు చేసుకొను హక్కు మరియు బస్ స్టాండ్ వద్ద, పాత పార్కు వద్ద టాయిలెట్స్ రుసుము నిమిత్తం మండపేట పురపాలక సంఘం గెజిట్ నెం. 18, తేది. 15-02-2024 లోని నిబంధనలు ప్రకారం 2024-25 సం॥ అనగా ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు ఫీజులు వసూలు చేసుకొనుటకు ది. 24-02-2024 తేదీ శనివారం ఉదయం 11.00 గం॥లకు మరియు 13 ప్రదేశాలలో పచ్చగడ్డి మరియు కొబ్బరి ఫలసాయం కోసుకొను హక్కు 3 సంవత్సర కాలమునకు లీజుకిచ్చుటకు ది. 24-02-2024 తేదీ శనివారం ఉదయం 11.30 గం॥లకు పురపాలక సంఘ కార్యాలయము నందు కమిషనర్ వారిచే గాని, వారి అనుమతి పొందిన అధికారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలం నందు పాల్గొనువారు ప్రథమ ధరావత్తు చెల్లించి, వేలం షరతులు మరియు పురపాలక సంఘ చట్టం నందలి సంబంధిత నిబంధనలకు లోబడి అధీకృత సాల్వెన్సీ/ వాల్యూషన్ లేదా బ్యాంక్ గ్యారంటీ సర్టిఫికేట్, సంబంధిత ఆస్తి దస్తావేజు నకలు, ఇ.సి. మరియు మున్సిపాలిటీకి ఎటువంటి బకాయిలు లేవని కమిషనర్ వారి నుండి పొందిన సర్టిఫికెట్ దాఖలు చేసి వేలం నందు పాల్గొనవలెను. మిగిలిన వివరములు రెవెన్యూ సిబ్బంది నుండి ఆఫీసు పని వేళలలో వచ్చి తెలుసుకొనవచ్చును.

సం/- **కమిషనరు**
మండపేట పురపాలక సంఘం

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

షేక్ సదాతున్నీసా, భర్త: అబ్దుల్ ఖాదర్ జిలానీ, డోర్ నెం. 21-11/2, గుడిమెట్ల వారి వీధి, జగన్నాధపురం, కాకినాడలో నివసిస్తున్న నా యొక్క **ఒరిజినల్ దస్తావేజు నెంబర్ 1849/2021, Dt. 26-2-2021, SRO,** పిఠాపురం నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజు **ది. 15-2-2024**వ తేదీన జగన్నాధపురం నా ఇంటి దగ్గర నుండి ఆర్‌టిసి కాంప్లెక్స్ వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎంత వెతికినా కనిపించలేదు. కనుక ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

షేక్ సదాతున్నీసా
భర్త: అబ్దుల ఖాదర్ జిలాని, డో.నెం.21-11/2, గుడిమెట్ల వారి వీధి, జగన్నాధపురం, కాకినాడ కాకినాడ జిల్లా, సెల్: 94930 56238

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు పట్టణము, 14వ వార్డు కాపురస్తుడు షేక్ రోషన్ మొహిద్దీన్ గారి కుమారుడు షేక్ ఖాశిమ్ అను నా యొక్క రిజిస్టర్డ్ స్థిరాస్తి సెటిల్‌మెంట్ దస్తావేజు ది. 28-4-2011వ తేదీన గల దస్తావేజుకు లింకు దస్తావేజు అయిన షేక్ రోషన్ మొహిద్దీన్ గారి భార్య షేక్ మొహరున్నీసా బేగం పేరున గల ది. 17-11-1984 తేదీ గల రిజిస్టరు క్రియ దస్తావేజు (దస్తావేజు నెం. 2750/1984) నేను నా ఇంటి నుండి జిరాక్స్ తీయించుటకు వెళ్ళుచుండగా పైన తెలిపిన ది. 17-11-1984 రిజిస్టర్డ్ క్రియ దస్తావేజు పోయినవి. కావున ఎవరికైన దొరికినచో నాకు అందజేయగలరు.

షేక్ ఖాశిమ్
S/o. రోషన్ మొహిద్దీన్
నిడదవోలు, సెల్: 94947 03289

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం
OS No. : 590 / 2023

Between : -
Kowchuluri Kedhan, S/o. Koteswara Rao, Hindu, Age 37 Yrs, Business, D.No.12-40, Pidimgoyyi, Venkatagiri-2, Rajahmundry, E.G.Dist., ...వాది
And
Kapa Satyanarayana, S/o. Nageswara Rao, Hindu, Age 40 Yrs, C/o. Thridathi Shyam Sundar, D.No. 2-28-116, Santhi Nagar, 3rd Street, Old Little Paradize School Back Side, Nidadavole, W.G.Dist ... ప్రతివాది

పై దావా గ్రంథములో వాది, ప్రతివాదికి ఎన్నిమార్లు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను, ప్రతివాది ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున, శ్రీ కోర్టు వారు ఈ పత్రిక ప్రకటన ద్వారా ప్రతివాదికి తెలియచేయునది దివి.28-02-2024వ తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం.10-30 ని.లకు ప్రతివాది వ్యక్తిగతంగా గాని, ప్లీడరు సమక్షంలో గాని హాజరు అయి ఏమైనా అభ్యంతరాలు ఉంటేగాని, వాదనలు గాని తెలుపుకొనవలెను లేనిచో శ్రీ కోర్టువారు, ప్రతివాది పరోక్షంలో దావా తీర్మానించదరని తెలియచేయుచున్నాము.

G.Mohanavarma, Advocate
Mob No. : 9441485759,
Rajahmundry Panduranganagar, Danavaipet,
Date : 10-02-2024 Rajahmundry, E.G.Dist.,

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు ప్రి॥ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 46/2021 OS 2/2014

DHR : శ్రీ వంగా వెంకటరమణ, తండ్రి : పోచయ్య, హిందూ, వయస్సు 58 సం॥, వ్యాపారం, డి.నెం.6-10-7, నంగాలమ్మ గుడి వీధి, నిడదవోలు, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా. ...NDDJCJC

Vs

శ్రీ యిమ్మిడి పల్లంరాజు, తండ్రి : సూర్యనారాయణ, వయస్సు 45 సం॥, హిందూ, పురుషుడు, వ్యాపారం, డి.నెం. 4-4-12, తాడిమళ్ల, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా. ...NDDJCJC

యీ నెంబరు డిక్రీ బాకీకి గాను యీ నెంబరు EP షెడ్యూలు ఉన్నిహరులు దాఖలా JDR స్థిరాస్తిని **ది.11-03-2024వ తేదీన ఉదయం గం॥10.30 ల నుండి** పై కోర్టు వారి యెదుట వేలం వేయుదురు గాన కావలసినవారు పాడుకొనవచ్చును. మిగిలిన వివరములు పై కోర్టు నాజరు గారి వద్ద గాని లేక DHR తరపు Advocate గారి వద్ద గాని తెలుసుకొనవలెను.

షెడ్యూలు

East Godavari District, Nidadavole Sub Registry, Nidadavole Mandal, Tadimalla Grama Panchayati Area, Tadimalla Village, an extent of Ac.0.35 cents spread in R.S.No.275, an extent of Ac.0.33 cents spread in R.S.No.276, extent of Ac.0.32 cents spread in R.S.No.278, Total comes an extent of Ac.1.00 cents. **Bounded by : East :** Land of Nijampudi Srinivas, **South :** Land of Rantu Surayya, **West :** Puntha, **North :** Land of Nijampudi Srinivas.

DHR Value : Rs.8,00,000.00
Amina Value : Rs.10,00,000.00
వేలం తేది : 11-03-2024

P.Venkanna Babu, B.Com, B.L.,
Advocate,
Nidadavole, E.G.Dist., Cell : 93476 26143

In the Court of the Hon'ble VII Addl. District Judge, Peddapuram
G.O.P. No. 96/2023
(In the matter of Sale of Minor's Property by Guardian)

Between:
Buddharaju Dhana Sireesha (Mother & Natural Guardian of Buddharaju Giri Dakshesh Sakesh Varma, who is owner of the petition schedule property) **...Petitioner**
AND
Nil **...Respondent**

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనరు కుమారుడు అయిన Buddharaju Giri Dakshesh Sakesh Varma మైనరు అయినందున పిటిషనర్ Buddharaju Dhana Sireesha గారు గార్డియన్ అయి ఉండి సదరు మైనరు కుమారుడు చదువు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని విక్రయం గురించి ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల **ది. 05-3-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పైన తెలిపిన కోర్టులో హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

Schedule: East Godavari District, Rajanagaram Sub-Registry, Gandepalli (M), Singarapalem Gram Panchayat, Zerayathi, Dry, R.S. No. 275/2, Agricultural land situated in an extent of Ac. 1.00 cents or 0.405 hectares (V), situated with the following boundaries.

EAST: Land belongs to Nune Lakshmanarao. **SOUTH:** Land belongs to Mummana Chinnodu, **WEST:** Land belong to Bobbara Dongodu, **NORTH:** Land belong to Gandreddy Suryarao.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

S.MURTUJA, Advocate
Kakinada, Cell: 9652538888

మహారాజశ్రీ రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
I.P. No.2/2024

Between:
కడిమి కుమారి -పిటిషనర్
మరియు
1) గెద్దం చిన్ని, భర్త: సత్యనారాయణ
2) తడినపతి వెంకటేశ్వరరావు, తండ్రి: వీర నాగ బ్రహ్మం
3) మలినేని విజయ, భర్త: సాంబశివరావు
4) బోయిన సత్యవతి, భర్త: ఆదినారాయణ
5) పసర్తి సుబ్బలక్ష్మి, భర్త: శ్రీనివాసరావు
6) కందుల శ్రీనివాసరావు, తండ్రి: మురళీధర్
7) కొట్టేటి వరలక్ష్మి, భర్త: వెంకటేష్
8) ఉల్లికల సత్యకుమారి, తండ్రి: లింగాలు
9) గుత్తుల సూర్యచంద్రరావు, తండ్రి: ముసలయ్య
10) అంబటి వరహాలు, భర్త: బాబ్జి
11) మల్లవరపు శోభారాణి, భర్త: జోహరి
12) ముద్దాడ అరుణ, భర్త: మహేశ్వరరావు
13) ఎమ్. శాంతకుమారి, భర్త: రాజు
14) తాడి సుజాత, భర్త: శ్రీనివాసరెడ్డి
15) పి.మహ్మద్ నెహెర్, తండ్రి పేరు తెలియదు
16) కాలాబత్తుల అనంతలక్ష్మి, భర్త పేరు తెలియదు
17) బొబ్బా అనంతలక్ష్మి, భర్త రాజారావు
18) సింగంశెట్టి వెంకటేశ్వర్లు, తండ్రి: సత్యనారాయణ
19) వీరపల్లి దుర్గ, భర్త: వెంకటేశ్వర్లు
20) యెల్లి భాస్కరరావు, తండ్రి పేరు తెలియదు
21) పి. పుణ్యవతి, భర్త పేరు తెలియదు
22) లక్ష్మినారాయణ, తండ్రి పేరు తెలియదు
23) ప్రాంగంగం భవాని, భర్త పేరు తెలియదు
24) రామలక్ష్మి, భర్త పేరు తెలియదు
25) రాంబాబు, తండ్రి పేరు తెలియదు
26) రవణమ్మ, భర్త: వెంకటరావు
27) గట్టు నాగమణి, భర్త: సత్యనారాయణ
28) బొక్కా నాగమణి, భర్త పేరు తెలియదు
29) గారపాటి సునీత, భర్త పేరు తెలియదు
30) పిల్లి బ్రహ్మాజీ, తండ్రి పేరు తెలియదు
31) బుచ్చె భారతి, భర్త పేరు తెలియదు
32) దాసరి సురేంద్ర గౌడ్, తండ్రి పేరు తెలియదు
33) ఆదిరెడ్డి మహేష్, తండ్రి పేరు తెలియదు
34) దంగేటి రేవతి దేవి, భర్త: నాగు
35) కందుల బాబి, తండ్రి: మురళీధర్
36) ఎమ్. సుధ, భర్త పేరు తెలియదు
37) వంగా దుర్గ, భర్త: రామకృష్ణ
38) లక్ష్మీకళ భర్త పేరు తెలియదు
39) దొడ్డి రమాదేవి, భర్త పేరు తెలియదు
40) కర్రి చంద్రావతి, భర్త: లోవరాజు -రెస్పాండెంట్స్

ప్రకటన

పై తెలిపిన పిటిషనర్ తనను ఇన్సాల్వెంట్గా నిర్ధారించమని కోరుచూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసినారు. సదరు పిటిషన్‌పై ఎవరికైనను ఏ విధమైన ఆక్షేపణలు వున్నచో **ది.26-02-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై తెలిపిన కోర్టులో స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోవలసినదిగా ఇందు మూలంగా తెలియజేయడమైనది.

బి.వి.రమణారావు
ఎస్. వి.మణికంఠ
యస్.చక్రవర్తి
న్యాయవాదులు, రాజమహేంద్రవరం
సెల్: 98490 69234
రాజమహేంద్రవరం, తేది:17-02-24